విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



గురువారం 01, ఆగష్టు-2024 4 పేజీలు

విశాఖపట్నంలో జరిగే జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయండి

ఏఐటియూసి జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ పిలుపు

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:నేటి నుండి మూడు రోజులు విశాఖపట్నంలో జరిగి ఏఐటియుసి జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శంకర్ కిశషోర్ పిలుపునిచ్చారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరులసమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అవలంపి స్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సుదీర్ఘమైన పోరాటానికి ఈ సమావేశాలలో కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఈవిలేకరుల సమావేశంలో సిపిఐ నాయకులు యాట శ్రీనివాసులు, నాగేంద్ర, మున్నా, లీల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సిడ్కోహౌసింగ్ స్కీమ్స్, ఆర్థిక,అభివృద్ధి ప్రణాళికలు సందర్శన

నవీ ముంబైలో మంత్రి నారాయణ పర్యటన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నవీ ముంబై నగర ప్రణాళికలు, అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తున్న సిడ్కోహౌసింగ్ స్కీమ్స్, ఆర్థిక,అభివృద్ధి ప్రణాళికలుగురించి మంత్రి నారాయణ అధికారులకు వివరించారు. సిడ్కో అధికారులురాజధాని అమరావతిని ప్రపంచంలో నెంబర్ వన్‌గా నిర్మించాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు ముందు కెళ్తున్నారు.దీనికి తగ్గట్లుగాగతంలోనే మాస్టర్ ప్లాన్లు రూపొం దించారు 2019 లో మరోసారి తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఉంటే అమరావతికి ప్రత్యేక గుర్తింపు వచ్చేదని ప్రభుత్వం చెబుతోంది.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాతఅమరావతి నిర్మాణం వేగవంతం చేయాలని నిర్ణయించింది.తాజాగా రాజధానినిర్మాణంలో 2019కు ముందు ఉన్న మాస్టర్ ప్లాన్ ప్రకారమే ముందుె కళ్లాలనిప్రభుత్వం నిర్ణయించింది.అమరావతి నిర్మాణంలో భాగంగా దేశ విదేశాల్లో అభివృద్ధి చెందిన ఆధునిక నగరాల నిర్మాణాల్లో అనుసరిం చిన విధానాలను గతంలో అధ్యయనం చేసింది ఏపీ ప్రభుత్వం.తాజాగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలోని బృందం నవీ ముంబైలో పర్యటించింది.మంత్రి నారాయణతో పాటు సీఆర్డీయే కమిషనర్ కాటంనేని భాస్కర్,అదనపు కమిషనర్లు నవీన్,సూర్య సాయి ప్రవీణ్ చంద్ లు ఈ పర్యటన కు వెళ్లారు. సిడ్కో అధికారులతో కలిసి నవీ ముంబై లో మంత్రి నారాయణ బృందం పర్యటించింది.నవీ ముంబై నిర్మాణంలో మహారాష్ట్ర ప్రభుత్వ సంస్థ గా ఉన్న సిటీ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్,ముఖ్య భూమిక పోషిస్తుంది.నవీ ముంబైనగరప్రణాళికలు,అభివృద్ధిలో సిడ్కో పాత్ర చాలా కీలకమైనది.మంత్రి నారాయణ బృందం నవీ ముంబై లో రోడ్ నెట్ వర్క్,ఇతర అభివృద్ధి ప్రాజెక్టులపై అధ్యయనం చేసిందినవీ ముంబై ఎయిర్ పోర్ట్ ప్రభావిత నోటిఫైడ్ ఏరియా లో పర్యటించింది మంత్రి బృందం..ఆ తర్వాత సిడ్కో అధికారులతో మంత్రి బృందం సమావేశమైంది. అక్కడి హౌసింగ్ స్కీమ్స్,ఆర్థిక ప్రణాళికలు,అభివృద్ధి ప్రణాళికలు గురించి సిడ్కో అధికారులు వివరించారు..నవీ ముంబై అభివృద్ధిపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు సిడ్కో అధికారులు.

నేడు ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ - కలెక్టర్ ఆనంద్

11

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేశారు. ఆగష్టు ఒకటవ తేదీ ఉదయం 6 గంటలకే లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లిపింఛన్లను అందించేందుకు సమాయత్తమయ్యారు. పింఛన్ల పంపిణీని కేవలం రెండురోజుల్లోనే నూరుశాతం అందించేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. ఈనెల 31వ తేదీనే బ్యాంకుల నుంచి పింఛన్ డబ్బులను డ్రా చేసుకుని ఆయా సచి వాలయాల వారీగా పంపిణీకి సిద్ధం చేశారు. ప్రభుత్వ అధికారులే నేరుగా లబ్ధిదారుల ఇంటికివెళ్లిపింఛన్లను అందిస్తారు.ఆగస్టు 1, 2వ తేదీల్లోగా ఎట్టి పరిస్థితిల్లో నూటికి నూరు శాతం పింఛన్లను అందించాలని అధికారులకు కలెక్టర్ ఆనంద్ స్పష్టమైన ఆదేశాలిచ్చారు. జిల్లాలో ఆగస్టు 1వ తేదీన 3,13,784 మంది పలు రకాల పింఛన్ లబ్ధిదారులకు చెల్లించేందుకు 132.58 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. పింఛన్లపంపిణీకి జిల్లావ్యాప్తంగా 6994మంది సిబ్బందిని క్లస్టర్ల వారీగా మ్యాపింగ్ చేశారు.నెల్లూరు నగరంలోని 48వడివిజన్‌పొర్లుకట్టప్రాంతంలోరాష్ట్రపురపాలక,పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఇందుకూరుపేట మండలం కుడితిపాలెం గ్రామానికి చెందిన పులి సుమన్‌కు రూ.15వేల వికలాంగుల పింఛన్‌ను అధికారులు అందించనున్నారు. ఇటీవల మంచానికే పరిమితమైన పులి సుమన్‌కు రూ.15 వేలు పింఛన్ అందించాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీని అందజేయగా, అతనికి రూ.15వేలు పింఛన్‌ను కలెక్టరు ఆనంద్ మంజూరు చేశారు. ఈ మేరకు గురువారం అధికారులు సుమన్ ఇంటికి వెళ్లి నూతనంగా మంజూరైన 15వేల పింఛన్‌ను అందజేయనున్నారు.

టీడ్కో గృహాలను వెంటనే పూర్తి చేయాలి

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని కలిసిన సిపిఐ నేతలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: అల్లిపురంలోని టీట్కో గృహాలను వెంటనే పూర్తి చేయాలని రూరల్ శాసనసభ్యులు శ్రీధర్ రెడ్డిని కలిసిన సిపిఐనాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ మాట్లాడుతూదాదాపు ఐదుసంవత్సరాల నుండి అల్లిపురంలోఉన్న టీట్కో గృహాల పనులు పూర్తికాలేదు. త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఆటోనగర్లో శిధిలావస్థలో ఉన్న గురుకుల పాఠశాల అక్కచెరువుపాడు దగ్గర ఉన్న గురుకులపాఠశాల పనులు పూర్తి చేసివెంటనేనూతన భవనంలో మార్చాలి,ప్రజల కోసంనిర్మించిన ఏసీ బస్ షెల్టర్లనునిరుపయోగంగాపడి ఉన్నాయిఅవిప్రజలకు ఉపయోగపడేలా చేయాలి. బారాషాహీద్ దర్గాలో మసీదును నిర్మించాలి దర్గా ప్రాంతంలో అభివృద్ధి చేసి పర్యాటక స్థలంగామార్చాలని రూరల్ శాసనసభ్యులు కాటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, సిపిఐ నాయకులు షబ్బీర్, సర్తాజ్, బాదుల్లా, గౌస్, అశోక్, రియాజ్, షాజహాన్, షాకీర్, తదితరులు పాల్గొన్నారు.

సంపదను సృష్టించే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు.. చెంచల బాబు యాదవ్

విశాలాంధ్ర-ఉదయగిరి : భారతదేశంలోనే విజనరీ కలిగిన, సంపదను సృష్టించే సామర్థ్యం కలిగిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని టీడీపీ అధికారంలోకి వచ్చిన రెండు నెలల కాలంలోనే ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలు చేసి చూపించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి చెంచల బాబు యాదవ్ అన్నారు. బుధవారం సాయంత్రం చెంచు రామయ్య నగర్ లో ఉన్న ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసినవిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్ర ఖజానాను దివాలా తీయించారని పిచ్చిపిచ్చి పనులతో రాష్ట్రం పూర్తిగా వెనుకబడేలా చేసారన్నారు. గత ప్రభుత్వంలో పేదవాళ్లకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తే వాగుల్లో వంకల్లో కొండల్లో కోనల్లో ఊరికి దూరంగా ఇద్దరు మనుషులు కూడా ఉండేందుకు సరిపడని విధంగా జగన్మోహన్ రెడ్డి కేటాయించారని ఇంటి నిర్మాణానికి కేవలం లక్ష ఇరవై వేల రూపాయలు మాత్రమే కేటాయించారని ఇప్పుడు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు,పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు నివేశ స్థలం కేటాయింపుతో పాటు నాలుగు లక్షల రూపాయల నిధులు కేటాయించటం ఎంతో చారిత్రకమైన అంశం అన్నారు. అదేవిధంగా ఉచిత ఇసుక పాలసీ తీసుకువచ్చి పేదలకు ఇంటి నిర్మాణం భారం కాకుండా చేశారని ఆయన అన్నారు. అధికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి కూటమి ప్రభుత్వంలో ఉన్న సన్నిహిత సంబంధాల వల్ల రాష్ట్రానికి మంజూరు చేయించుకున్నారని రాష్ట్ర రాజధానికి ప్రత్యేకంగా 15 వేల కోట్ల రూపాయలు తీసుకొచ్చారని ఆయన అన్నారు. స్థానిక నియోజకవర్గ పరిస్థితికి వస్తే పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అన్న చందంగా శాసనసభ్యులు కాకర్ల సురేష్ అసెంబ్లీలో

మొదటి రోజు తన మొదటి అవకాశం లోనే ఉదయగిరి నియోజకవర్గ చిత్రపటాన్ని కళ్ళకు కట్టినట్టు ఆవిష్కరించారని ఉదయగిరి,వింజమూరు ప్రాంతాల్లో డయాలసిస్ సెంటర్ల ఏర్పాటుతో పాటు రహదారి సౌకర్యాలు, తాగు సాగునీటి అవసరాలు వలసల నిర్మూలనకు ఉపాధి అవకాశాలు కావాలని అసెంబ్లీలో కోరడంతో వెంటనే స్పందించిన ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ నియోజకవర్గానికి 40 లక్షల రూపాయల గ్రాంట్ ను ప్రకటించడం అనూహ్యమైన పరిణామం అని అన్నారు. నెల్లూరు జిల్లాలో పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సారథ్యం లో మంత్రులు నారాయణ ఆనం రామనారాయణరెడ్డి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చొరవతో నియోజకవర్గానికి మహర్దశ పట్ట బోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలల కాలంలోనే గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో చేయలేని పనులు చేస్తుంటే ప్రతిపక్ష హోదా కూడా లేని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేయటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమావేశంలోతెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న, మాజీ కన్వీనర్ బొజ్జ నరసింహులు, లీగల్ సెల్ అడ్వైజర్ సంధి రెడ్డి రామారావు,నల్లిపోగు రాజా,జల్సా యాదవ్,అంబటి మస్తాన్, ఉడతా సుమన్,ఖాన్నా, మాబాషా, తదితరులు పాల్గొన్నారు.

78వస్వాతంత్ర దినోత్సవవేడుకల ఏర్పాట్లు

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుక లను అత్యంత ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా సంబంధిత శాఖల అధికారులను జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ యం సూర్య తేజ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుటకు ఎవరికి కేటాయించిన విధులను ఆయా శాఖల అధికారులు భాధ్యత తో నిర్వహించాలన్నారు. అందరు అధికారులు సమన్వయంతో కలిసికట్టుగా పని చేయాలన్నారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే వేడుకలతో పాటు జిల్లా లోని అన్ని విద్యాసంస్థల్లో పండుగ వాతావరణంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగేలా విద్యా శాఖాధికారులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా నెల్లూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌ను శోభాయమానంగా అలంకరించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థినీ విద్యార్థులచే నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకునే విధంగా ఉండేట్లుగా సంగీత కళాశాల, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన వినూత్నంగా ఉండేట్లుగాను, ఆయా శకటాలపై చేసే ప్రదర్శనలు లైవ్లీగా,విద్యార్థినీ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపే విధంగా ఉండేట్లు చూడాలన్నారు. ఈసమావేశంలో డిఆర్ఓ లవన్న,అడిషనల్ ఎస్పీశ్రీనివాసరావుశాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

అనసూయ టీచర్ పదవీ విరమణ.. విద్యార్థులు కన్నీరుమున్నీరు

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ :టీచర్.. మా బడికి ఇంకా రారా మీరు.. మిమ్మల్ని చూడాలంటే ఎలా.. మీరు చెప్పే పాఠాలు మాకు ఎవరు చెప్తారు.. మళ్లీ మా బడికి రండి మేడం.. అంటూ విద్యార్థిని విద్యార్థులు కన్నీరు పెట్టుకున్నారు. రిటైర్ అయిన ఉపాధ్యాయురాల కోసం విద్యార్థులు కన్నీరు పెట్టుకొన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయురాలికి ఉన్న అనుబంధానికి ఈ సంఘటన అద్దం పడుతుంది. నెల్లూరు నగరం బుజబుజ నెల్లూరు నాగమ్మ కాలనీ ఎంపీపీ ఎస్ ఉపాధ్యాయురాలు పసుపులేటి అనసూయ బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆమెను పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు ఆమెను చుట్టుకొని భోరున వెలపించారు. రిటైర్ అయిన కూడా మీరు మా బడికి రావచ్చు కదా.. మాకు పాఠాలు చెప్పచ్చు కదా.. అంటూ ఆ చిన్నారులు ఆమెను పట్టుకొని కన్నీరు పెట్టుకోవడంతో పాఠశాలలో మిగిలిన ఉపాధ్యాయులు చలించి పోయారు. ఏడున్నర సంవత్సరాల క్రితం అనసూయ టీచర్ బుజబుజ నెల్లూరు నాగమ్మ కాలనీ ఎంపీపీ ఎస్ పాఠశాలకు బదిలీపై వచ్చారు. ఏడున్నర సంవత్సరాల పాటు వారితో మమేకమై ఉండడంతో ఆమె రిటైర్ కావడం విద్యార్థులు జీర్ణించుకోలేకపోయారు. ఆమె రిటైర్ అయి వెళ్తుండడంతో కన్నీరు పెట్టుకొని విలపించారు.

అనసూయ మేడం సేవలు వెలకట్టలేనివి

రిటైర్ అయిన ఉపాధ్యాయురాలు అనసూయ ను పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం నరసింహులు మాట్లాడుతూ ఆమె సేవలు వెలకట్టలేనివని అన్నారు. అంకితభావంతో పాఠాలు బోధించి అందరి మన్ననలు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జయరాములు, ఝాన్సీ లక్ష్మి, వినయ కుమారి పాల్గొన్నారు.

మా స్థలాలను అక్రమంగా తొలగించారని సిద్ద వరం గ్రామస్థుల అవేదన

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని సిద్దవరం గ్రామంలో మా స్థలాలను అక్రమంగా తొలగించారని సిద్దవరం గ్రామస్తులు ఆవేదన, బుధవారం నాడు సిద్దవరం గ్రామంలో గ్రామస్తులు మాట్లాడుతూ గత సోమవారం నాడు ఎంపీడీ వో, సిద్దవరం పంచాయతీ సెక్రటరీ చెంచయ్య మరియు పోలీస్ బందోబస్తుతో మా ఇంట్లో మగవారు లేని సమయంలో ఆ స్థలాలను జెసిబి సహాయంతో చదును చేయడం జరి గింది . గత 44 సంవత్సరాల నుంచి ఆ స్థలంలో మా ఆవులను కట్టేసు కుంటూ, గడ్డివాముల ను, దిబ్బలను వేసుకుంటూ ఆ స్థలంలోవినియోగిం చుకుంటున్నాము ,మా పై కక్ష సాధింపులు కై గుంట కింద రమేష్ రెడ్డి ,గుంట కింద శ్రీహరి రెడ్డి , కోటం రెడ్డి రమేష్ రెడ్డి, బొమ్మిరెడ్డి రాఘవ రెడ్డి, అధికార బలంతో మా ప్రహరీ గోడను మరియు గడ్డివాములను, దిబ్బలను జెసిబి సహాయంతో తొల గించడం జరిగింది గత సంవత్సరం జూలై తేదీన సిద్దవరం యూపీ స్కూల్ నందు గ్రామ సభ నిర్వహిం చి ఈ స్థలంలో ఎటువంటి రోడ్డు లేదని సిద్దవరం గ్రామ సర్పంచ్ మరి యు సెక్రటరీ చెంచయ్య గ్రామ ప్రజ లు తీర్మానించడం జరిగింది . పంచాయతీ సెక్రటరీ చెంచయ్య గోడ కూడా నిర్మించు కోమని మాకు చెప్పడం జరిగింది ,కానీ అదే సెక్రటరీ సోమవా రం నాడు అధికారులను తీసుకొని వచ్చి మా స్థలాలను చదును చేయ డం జరిగింది దీనిపైన జిల్లా ఉన్నత అధికారులు కలెక్టర్ విచారించి మా కు తగు న్యాయం చేయవలసిందిగా కోటంరెడ్డి రవికుమార్ రెడ్డి, మోరం రెడ్డి రామిరెడ్డి, మోరం రెడ్డి గుణ భూషణమ్మ, పొలంరెడ్డి శివరామ మ్మ, బండి శారదమ్మ, పోలంరెడ్డి కోటేశ్వర్ రెడ్డి, తదితరులు కోరారు.

విద్యార్థులు శాస్త్రీయ విద్యా సాధనకై పోరాడాలి : పిడిఎస్‌యూ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : విద్యార్థులు శాస్త్ర విద్యా సాధనకై, సమసమాజస్థాపనలో భాగస్వామ్యంకావాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమారు లు పిలుపునిచ్చారు.నెల్లూరు జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం బుధవారం నెల్లూరు నగరంలో జరిగింది. ఈ సమావేశానికి పిడిఎస్‌యూ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు సునీల్అధ్యక్షత వహించారు. రాజశేఖర్, వినోద్ కుమార్‌లు మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలువిద్యను సంస్కరిస్తున్నామంటూనే, విద్యారంగాన్ని నాశనం చేస్తున్నారన్నారు.మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానంద్వారా ప్రాథమిక విద్య ధ్వంసం అవుతుందన్నారు. రాష్ట్రాల ఫెడరల్ హక్కులు దెబ్బతింటున్నాయి అన్నారు. కేంద్ర బడ్జెట్ లో విద్య రంగానికి ఒకలక్ష 48వేలకోట్ల రూపాయల కేటాయించడంచాలా దారుణం అన్నారు.నీట్ పరీక్షనురద్దుచేసి మరలా నిర్వహించాలన్నారు. 20లక్షల మంది విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దుచేసిపరీక్షలురాష్ట్రపరిధిలో జరిగే విధంగాచూడాలన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన చంద్ర బాబు నాయుడు ప్రభుత్వ విద్యారంగాన్నిఆదుకొనినిరుద్యోగులకు న్యాయం చేయాలన్నారు. జీవో నెంబర్ 84, 83, 117 లనురద్దుచేసి ప్రాథమిక పాఠశాలలను కాపాడాలన్నారు. పీజీ విద్యార్థులకు రియంబర్స్మెంట్ రాకుండా అడ్డుకున్న జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్77నురద్దుచేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 16,134 పోస్టులకే డిఎస్సి వేయటంవిడ్డురంఅన్నారు. సంక్షేమ హాస్టల్స్ లో మెస్ చార్జీలు సరిపోక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనేపెరిగినధరలకు అనుగుణంగామెస్ చార్జీలుపెంచాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలకు వెంటనేనోటిఫికేషన ఇవ్వాలన్నారు. నగరంలోఉన్న విక్రమ సింహపురియూనివర్సిటీ నిధుల లేని ఇబ్బందులు పడుతుం దని100 కోట్లు విడుదలచేయాలని డిమాండ్ చేశారు.

నూతన జిల్లా కార్యవర్గం: ఈ కౌన్సిల్లో 17 మంది నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నామన్నారు.. అధ్యక్షులుగా ఎం సునీల్, ప్రధాన కార్యదర్శిగా ఎస్కే షారుక్, శ్రావణ్, ప్రసాద్.ఉపాధ్యక్షు లుగా, చరణ్, ఆసీర్ లు సహాయ కార్యదర్శులుగా, వసీం జిల్లా కోశాధికారితోటి 17 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా క్రింది తీర్మానాలు చేశారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ తక్షణమే 100 కోట్లు నిధులు విడుదల చేయాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి పీజీ విద్యార్థులకు స్కాలర్షిప్పులను దూరం చేసే జీవో నెంబర్ 77ను రద్దుచేయాలి. ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలలోఫీజులునియంత్రణ చట్టం అమలు చేయాలి. తల్లికి వందనం కార్యక్రమం వెంటనే ప్రారంభిం చాలి. ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందివిద్యార్థులకు అందించాలి. 50 వేలటీచర్ పోస్టులు తోటి మెగాడీఎస్సీప్రకటించాలి.

పాము కాటుకు మృతి చెందిన లతకు సేవా భారతి అర్థిక సాయం

విశాలాంధ్ర-రాపూరు: మేజర్ పంచాయతీలోని వెంకటేశ్వర పురం గిరిజన కాలనీ లో మంగళవా రం తెల్లవారి జామున భూపతి లత (10) గిరిజన బాలిక పాము కాటు తో మృతి చెందిది.కేసు దర్యాప్తు చెస్తున్నట్లు ఎస్ ఐ మాల్యాద్రి తెలియ జెసారు. బుధ వారం బాలిక తాతయ్య భూపతి రఘురామయ్య జయమ్మ వార్లకు సేవా భారతి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పెను బాల బ్రహ్మ య్య బిజెపి మండల అధ్యక్షుడు దూడల పెంచలయ్య వెలికింటి ప్రదీప్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూలీలు సంఖ్యను పెంచాలి! ఇన్చార్జి ఏపిడి బాబురావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కందుకూరు మండల కార్యాలయలో ఇన్చార్జి ఎపిడి బాబురావు సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూఆయా గ్రామాలలో కూలీల సంఖ్యను పెంచాలన్నారు. 4గంటలు సేపు కూలీలు పనినీ చేయాలని పేర్కొన్నారు. పని కావాలని అడిగినా కూలీలకు పనుండేలా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఎల్‌వి సుజాత,టిఏ, సిఓ, సహయకులు పాల్గొన్నారు.

శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేటలో వెలసిన శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంనూతన పాలక మండలిప్రమాణస్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా సాగింది. అర్బన్ ఆర్యవైశ్య సంఘం నేతలు ప్రవీణ్ శంకర్, కోటా సత్యం, సోమిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారుకమిటీ నూతన గౌరవ అధ్యక్షులుగా కొండా ప్రవీణ్శంకర్,గౌరవసలహాదారు సేగుషణ్ముఖరావు,అధ్యక్షుడుగాకోటగురుబ్రహ్మం,ఉపాధ్యక్షులుగావేమ వారువెంకటప్రసాద్, సెక్రటరీనిచ్చిన మెట్ల చిరంజీవి, జాయింట్ సెక్రటరీగా మునగా వెంకటేశ్వర్లు,కోశాధికారిజనార్దన్ రావు,కమిటీ సభ్యులుగా ఆంజనేయులుసురేష్ ,పొడమాలరమేష్,కిషోర్,బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు ప్రవీణ్ కుమార్ పైడా కృష్ణప్రియ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమవంతు కృషిచేస్తామనిదాతలసహకారం తోఆలయ అభివృద్ధికి విశేషంగాకృషిచేస్తామని తెలియజేశారుఈకార్యక్రమంలో ఆర్యవైశ్యప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ముందుజాగ్రత్త చర్యగా పోలీసులుఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్దఎత్తున బందోబస్తునుఏర్పాటు చేశారు. కార్యక్రమం అనంతరం ఆలయంలో పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.

స్ఫూర్తిప్రదాతల పేర్లతో ప్రభుత్వ పథకాలు హర్షణీయం

విశాలాంధ్ర -కొండాపురం:భావి తరాలకు స్ఫూర్తిని అందించే సమాజ సేవకులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తల పేర్లతో ప్రభుత్వ పథకాలను అమలు చేయడం హర్షణీయం అని ఉదయగిరి నియోజక వర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గద్దె రామకృష్ణ ఒక ప్రకటనలో తెలి పారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖలో పథకాలను డా.సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ, అబ్దుల్ కలాం పేర్లతో అమలు చేయాలని నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కి విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌కి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు ఇచ్చే విద్యా కానుక ద్వారా యూనిఫాం, పుస్తకాలు, స్కూల్ బ్యాగ్, బూట్లు, సాక్స్ లాంటివి ఇస్తున్నారు. ఈ పథకాన్ని డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో అమలు చేయడం సముచితం. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి, ఆంధ్రా విశ్వవిద్యాల యానికి ఉప కులపతిగా, భారత తొలి ఉపరాష్ట్రపతిగా, 2వ రాష్ట్రపతిగా సమర్థంగా బాధ్యతలు నిర్వర్తించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం రేపటి పౌరులకు మార్గ నిర్దేశనం చేస్తుందన్నారు. ఆ మహ నీయుల దివ్యాశీసులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నాయక త్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిద్దాం.

పింఛన్ల పంపిణీ విజయవంతం చెయండి.. మన్నేటి

విశాలాంధ్ర-ఉదయగిరి : మండలం పరిధిలో గడప గడప కు పింఛన్ల పంపిణీ అనే సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి తెలుగుదేశం, జనసేన నాయకులు కార్యకర్తలు సహకరించి విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మాజీ ఏ ఎం సి ఛేర్మెన్ మన్నేటి వెంకట రెడ్డి గురువారం పిలుపునిచ్చారు.సచివాలయం సిబ్బందితో సమన్వయం చేసుకొని ఎవరి గ్రామంలో వారు వీలైంత తొందరగా లబ్దిదారులకు అందేలా చూడాలని కోరారు సచివాలయం సిబ్బంది తొందరగా సచివాలయం చేరుకోవాలన అనంతరం లబ్ధిదారులు ఇళ్ల దగ్గరే ఉండాలని ఆయన కోరారు.

ప్రసాద్ మరణంతో మంచి కార్యకర్తలు కోల్పోయిన జనసేన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సర్వేపల్లి నియోజకవర్గం, చిన్న చెరుకూరు జనసైనికులు ప్రసాద్ తోటపల్లి గూడూరు వద్ద జరిగిన యాక్సిడెంట్ లో ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది.ప్రభుత్వ హాస్పటల్ నందువారి మృతదేహాన్ని జనసేన నాయకులువేముల పాటిఅజయ్, గునుకులకిషోర్, నూనెమల్లికార్జున యాదవ్,కృష్ణారెడ్డి,రవి,కిషోర్ తదితరులు సందర్శించివారి బందు మిత్రులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయినాతనకి ఎవరూ లేకపోయినా మా అన్న పవన్ కళ్యాణ్ ఉన్నారుమాది జనసేన కుటుంబం అని కాలరెత్తి నిన్నటి సార్వత్రిక ఎన్నికల్లో కూడా జెండా పట్టి మాతో నడిచిన జనసైనికుడు ప్రసాద్ ఇకలేరుఅనేమాట నమ్మలేకున్నాం.వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని కోరుకున్నాము అని తెలిపారు.ప్రభుత్వ హాస్పిటల్ నందుమహాదేహాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాన్ని అడిగి తెలుసుకుని పోలీసులు విచారించి తగు న్యాయం చేయవలసిందిగా తెలిపి, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-గుడ్లూరు : మండలంలోని చేవూరు వద్ద శ్రీ రామ దూత స్వామి అనాధ పిల్లల ఆశ్రమ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఆడియో విజువల్ క్లాసులను బుధవారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. వేదపారాయణం చేస్తూ ఆత్మీయంగా స్వాగతం పలికిన విద్యార్థులు, ఆశ్రమ నిర్వాహకులు.. తర్వాత దత్తాత్రేయ స్వామి ఆలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రారంభోత్సవ కార్యక్రమాల అనంతరం పాఠశాలలోని 154 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు దుప్పట్లు పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ఇంచార్జ్ హనుమంతరావు చౌదరి, కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, కరస్పాండెంట్ డాక్టర్ ఎం.వి చలపతిరావు, ఆశ్రమ కమిటీ సభ్యులు డాక్టర్ చంద్రకుమార్, టిడిపినేతలు, మాజీ ఎంపీపీ పొట్టేళ్ల మురళి పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం,కాలువ పూడికల తీత..ఎంఆర్‌పిఎస్ కృతజ్ఞతలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మేజర్ పంచాయతీ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు ప్రత్యేక పారిశుద్ధ్యంలో బాగంగా సైడు కాలువలు పూడికలు తీయుట తీసి న చెత్తను ట్రాక్టర్ ద్వారా బయటకు తోలటంలో బాగంగా అరుంధతి వాడలో మసీదు వీధి నుండి డ్రైనేజీ కాలువల పూడిగను తీయించారు. ఈ మేరకు ఎంఆర్ పిఎస్ నూతన కమిటి కార్యదర్శి శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలియజెసారు.సుమారు 10 రోజుల క్రితం పంచాయతీ సెక్రెటరీ శ్రీనివా సరావు ని కలిసి ఈ విషయంపై వినతి పత్రం అందజేశామన్నారు. సెక్రెటరీ స్పందించి కాలువలో శుభ్రంచేయిస్తున్నందు సెక్రటరీ శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలియ జేశామన్నారు.

కావలిలో 100 అడుగుల జాతీయ పతాకం నిర్మాణం : ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రతి ఒక్కరిలోజాతీయభావం పెంపొందేలాకావలి పట్టణంలోని అన్న క్యాంటిన్ ఎదురుగా నిర్మాణం చేపడుతున్న 100 అడుగుల జాతీయ పతాకం కు సంబందించిన పనులను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం పరిశీలించారు. కావలి పట్టణానికి ఒక ఐకానిక్ ఉండేలా ఎమ్మెల్యే సొంత నిధులతో, స్వీయ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపడుతున్నారు.పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ కు తగు సూచనలు చేశారు.. డిజైన్ ప్రకారం త్వరితగతిన పనులు చేపట్టి ఆగష్టు 15న ప్రారంభంఅయ్యేలా చూడాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కావలిపట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు,కావలి నియోజకవర్గలీగల్సెల్అధ్యక్షులు గుంటుపల్లిరాజ్ కుమార్ చౌదరి,తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు పాలపిట్ట దీర్ఘకావ్యం అందించిన రచయిత కిషోర్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని బుదవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో కలిసి నాచే విరసించబడిన పాలపిట్ట దీర్ఘకావ్యం అందించడం జరిగినది. మరింత ప్రజా ప్రయోజనమైన, సమాజానికి ఉపయోగపడే సాహిత్యం నీ నుండి రావాలి కిషోర్ అంటూ భుజం తట్టి ప్రోత్సహించి చిరునవ్వుతో తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలకు బిల్లులు చెల్లించని వైసీపీ ప్రభుత్వం-చేజర్ల

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు:టిడిపి హయాంలో మంజూరై, ఇళ్లనిర్మాణాల పూర్తి చేసుకొన్న వారికి బిల్లులు చెల్లించకుండా వేధించిన వైసిపి ప్రభుత్వమని తెలుగుదేశం పార్టీనెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్లవెంకటేశ్వరరెడ్డి తెలియజేశారు. బుధవారం నెల్లూరులోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 2014 - 19 మధ్య ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం క్రిందగృహాలుమంజూరై నిర్మాణాలపూర్తి చేసుకొన్న వారికి,అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 2019 ఫిబ్రవరి వరకూ బిల్లులు చెల్లించింది. ఎన్నికల కోడ్ కారణంగాకొన్నిబిల్లులు చెల్లించలేకపోయింది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారం కోల్పోయే నాటికి,దాదాపుగా మూడు లక్షలమందికి 950కోట్లురూపాయలు బకాయిలు ఉన్నాయి. అయితే వీరంతా తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఇళ్లు నిర్మించుకొన్నారనే కారణంగా జగన్మోహన్ రెడ్డి వీరికి బిల్లులు చెల్లించకుండాఇబ్బంది పెట్టారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఇళ్లనిర్మాణాలలో అవకతవకలు జరిగాయన్నారు. వాటిపై విచారణ జరిపి నిజమైన లబ్దిదారు లకు బిల్లులు చెల్లిస్తామని చెప్పి, వైసిపిప్రభుత్వం వీటిపై రెండు సార్లు వెరిఫికేషన్ చేయించింది. ఈ వెరిఫికేషన్ ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవకతవకలు జరగలేదని తేలింది. అయినప్పటికీ వీరికి బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేశారు. వీరికి బిల్లులు చెల్లించ మని నాటి ప్రభుత్వానికి, అనేక మార్లు విజ్ఞప్తి చేసిన ప్పటికీ బిల్లులు చెల్లించ లేదు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చినతరువాత వీరికి చెల్లించవలసిన బకాయిలు చెల్లించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేయడం జరిగింది.గృహ నిర్మాణ శాఖ సమీక్ష సందర్భంగా,ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం క్రింద ఇళ్ళునిర్మించుకొని బిల్లులు రానిబాధితు లకు వెంటనే బిల్లులుచెల్లించమని సీఎం ఆదేశించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రికిధన్యవాదాలు తెలియచేస్తున్నానని అన్నారు.

జలదంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుర్వేద కేంద్రాన్ని పరిశీలించిన ఏపీ సిఆర్‌పియఫ్ రాష్ట్ర కమిటీ

విశాలాంధ్ర-జలదంకి : ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కుడారి తిరుపాలు ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బెల్లంకొండ మమూల ఆధ్వర్యంలో బుధవారం జలదంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నగళ్ళ ఉదయ్ కుమార్, రాష్ట్ర డెవలప్మెంట్ ఆర్గనైజర్ చల్లా హనుమా రెడ్డి మాట్లాడుతూ చుట్టూ ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో పేదవారు ఆసుపత్రికి వస్తుంటారని వారితో మంచి హృదయంతో మాట్లాడి రోగులకు ధైర్యాన్ని కల్పించడం అవసరం ఉందని అన్నారు. మెరుగైన వైద్యం అందేలా చూడాలని వైద్యులను కోరారు. మెడిసిన్, చికిత్స, వార్డులు పరిశుభ్రత తదితర అంశాలపై పరిశీ లించి సుదీర్ఘంగా చర్చించారు. సమయపాలన ఖచ్చితంగా పాటిం చాలని వైద్యాధికారులను కోరారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదల కొరకు ఏర్పాటు చేసిన ఆసుపత్రులను పేదలు ఉపయోగించుకుని వైద్య సేవలు పొందాలని సూచించారు. ఆసుపత్రి సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయపాలనను పాటించాల్సిం దేనన్నారు. ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను పేషెంట్లకు కల్పించడం జరుగుతుందన్నారు. ఏ సమయంలో అయినా వైద్యం అందేలా చూస్తున్నట్లు తెలియజేశారు. అక్కడి నుండి నేరుగా ఆయుర్వేద కేంద్రాన్ని పరిశీలించారు. రాత్రి విధుల్లో ఒక నర్సు, వాచ్మెన్ మాత్రమే ఉంటారని సిబ్బంది కొరత ఉందని వైద్యులు ఈ కమిటీకి తెలియజేశారు.రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బెల్లంకొండ మమూల మాట్లాడుతూ ఎంతో మందికి ఆయుర్వేద వైద్యం అందించుట కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసింది అన్నారు.ఆయుర్వేద వైద్యులు పేషెంట్లకు అవగాహన కల్పించి వారికి వైద్యం అందించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ విషయంలో ఆయుర్వేద డాక్టర్ని ఫోరం తరపున అభినందించారు. వినియోగదారులు తమ సమస్యల్ని ఫోరం సభ్యులకు సమాచారం అందించాలని కోరారు. జిల్లా అధికారులు జలదంకి ఆసుపత్రిలో రోగులకు ఇంకా మెరుగైన వైద్యం అందేలా డెవలప్మెంట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నగళ్ళ ఉదయ్ కుమార్ రాష్ట్ర డెవలప్మెంట్ ఆర్గనైజర్ చల్లా హనుమా రెడ్డి వైద్యులు, సిబ్బంది, ఆయుర్వేద వైద్యులు సిబ్బంది ,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్, కావలి డివిజన్ మహిళా ప్రెసిడెంట్ వంటేరు రోహిణి జిల్లా ఈసీ మెంబర్ నాగరాజు, కావలి డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పానేటి నాగరాజు, మహిళా వైస్ ప్రెసిడెంట్ రమాదేవి ,కావలి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంటేరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎలుకల నివారణకు సూచనలు

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండలంలోని నరుకురు గ్రామంలో బుధవారం వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ.రాజ్ కుమార్ మండల వ్యవసాయ అధికారిణి వి.వి శిరీష రాణి వి ఏ ఏ లు నిరీష ,కుసుమ, విద్యాసాగర్ ,కావేరి ,శశి ,అనూష , దయానా లు కలిసి వరి పొలాలను సందర్శించారు పొలాల్లో ఎలుకలు వలన కొంత పంట నష్టాన్ని గుర్తించారు నివారణకు బ్రోమోడైలిన్ , జింక్ ఫాస్పైడ్, వాడాలని సూచించారు కొంతమేరకు సుడిదోమ(బి పి హెచ్) గుర్తించినట్లు తెలిపారు వీటి నివారణకు నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రా/లీ నీటిలో కలిపి వాడాలని మరియు నత్రజని ఎరువుల వాడకం తగ్గించాలని నీరు నిలువ లేకుండా చూసుకోవాలని తూర్పు పడమరలుగా దారులు తీయాలని సూచించినారు.

మాదిగల ఆత్మీయ సభను విజయ వంతం చేయండి-గోవిందు రంగయ్య

విశాలాంధ్ర -రాపూరు : రాపూరులో ఆగస్టు 11 వతేది మధ్యాహ్నం 3 గంటకు జరిగే మాదిగల ఆత్మీయ సభను జయప్రదం చేయాలని ఎంఆర్ పిఎస్ అధికార ప్రతినిధి గోవింద రంగయ్య మాదిగ తెలియజెసారు.ఈ సందర్భంగా రాపూరు మండలంలోని రావిగుంటపల్లి గ్రామంలో గోవిందు రంగయ్య మాదిగ మాట్లా డుతూ ఆగస్టు 11వ తేదీ మధ్యా హ్నం మూడు గంటలకు రాపూరు పట్టణంలో జరిగే మాదిల ఆత్మీయ సభను విజయవంతం చేయాలని ఈ సభ ద్వారా మన అస్తిత్వాన్ని ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని, మాదిగల అంతిమ లక్ష్యమైన ఎస్సీ వర్గీకరణ సాధించుకోవాలంటే ఈ సభ విజయవంతం కావాలని ప్రతి ఒక్క మాదిగ బిడ్డ ఈ సభకు వచ్చి జాతి గౌరవాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నాయకులు శాసన రమేష్, బిల్లు పాటి ప్రభాకర్, కొమ్మలు గౌరయ్య, సర్వేపల్లి వెంకటేష్, యూత్ నాయకులు శీను, ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సివికె ప్రభుత్వ కళాశాలలో ఉచిత మెగా వైద్యశిబిరం

విశాలాంధ్ర -రాపూరు: రాపూరు లోని సివికె ప్రభుత్వ కళాశాలలో ఆగస్టు 4 వ తేది అదివారం ఉదయం 9.30 గం లోనుండి మధ్యాహ్నం 2.30 వరకు మాదాల మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వారి అద్వర్యాంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తామని డాక్టర్ మాదాల వేంకట తరుణ్ జనరల్ సర్జన్ హాస్పి టల్ చెర్మన్ తెలియజెసారు. వైద్య శిబిరంలో డాక్టర్లు:సునీల్ కుమార్ జెనరల్ మెడిసిన్,ఘగర్ వ్యాధి నిపు ణులుబీడాక్టర్ కమతం ప్రశాంత్ కంటి వైద్య నిపుణులుబీ డాక్టర్ పెంచల య్య వాసం చెవి, ముక్కు,గొంతు వై ద్యనిపుణులచె అన్ని రకాల వ్యాదు లను ఉచితంగా పరీక్షిస్తారనిఆ ఒక ప్రకటనలో తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన కావలి రూరల్ ఎస్ఐ

విశాలాంధ్ర -నెల్లూరు : కావలి రూరల్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బాల కృష్ణయ్య బుధవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.

బాల్య వివాహాలపై పోలీసుల అవగాహన

విశాలాంధ్ర-ఉదయగిరి:బాల్య వివాహాలు జరిపించటం చట్ట ప్రకారం నేరమని ఉదయగిరి సిఐ గిరిబాబు అన్నారు. బుధవారం సున్నం వారి చింతల గ్రామంలో సిఐ గిరిబాబు, ఎస్ఐ ఇంద్రసేనా రెడ్డి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం నిర్దేశించిన వయసు లోపల వివాహం జరిపితే చట్టం కఠినంగా శిక్షిస్తుందని పేర్కొన్నారు. చదువుకునే వయసులో వివాహాలు జరిపిస్తే వారి నాశనం చేసినట్లేనని బాలవివాహాలు గ్రామాల్లో జరగకుండా అంగన్వాడి, ఆశా కార్యకర్తలతో పాటు బాధ్యత గల ప్రతి ఒక్క పౌరుడు అడ్డుకోవాలని పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ఇరిగేషన్ పనులలో కాకాణి అనుచరులు దోపిడి

చెరువులు కాలువలు పరిశీలనలో ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు: సర్వేపల్లి నియోజకవర్గంలోని ఇరిగేషన్ పనులలో కాకానితో పాటు ఆయన అనుచరులు కోట్ల రూపాయలు దోపిడీకి పాల్పడ్డారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన మనుబోలు మండలంలోని అక్కంపేట ,వీరంపల్లి గ్రామాల్లో జరిగిన ఇరిగేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా గత వైసిపి ప్రభుత్వంలో కాకాని హయాంలో 200 కోట్లు అవినీతి జరిగిందని ఆరోపించారు. ఇరిగేషన్ అవినీతిపై చంద్రబాబుకు నివేదిక ఇచ్చామని త్వరలో సిఐడి విజిలెన్స్ విచారణ జరపాలని కోరామన్నారు. పార మట్టి వేయకుండా నిధులు తినేశారని విమర్శించారు. వ్యవసాయ మంత్రిగా మూడు లక్షల ఎకరాలు మొదటి పంట బీడు పెట్టించిన ఘనత కాకాని దేనని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో హెూల్సేల్ గా దోచుకుంటే నియోజకవర్గం లో మంత్రులు ఎమ్మెల్యేలు రిటైల్ గా దోచుకున్నారని విమర్శించారు. సర్వేపల్లి నియోజకవర్గం లో కాకాని కుడి ఎడమ భుజాలైన నిరంజన్ రెడ్డి కిరణ్ రెడ్డి ఇరిగేషన్ పనుల్లో కోట్లు దోచుకున్నారని విమర్శించారు. కాకాని దమ్ముంటే ఇరిగేషన్ పనులు జరిగిన చెరువుల దగ్గరకు వచ్చి ఎలాంటి అవినీతి జరగలేదని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసే కాకాని ఆయన అనుచరులు దోచుకున్నారని విమర్శించారు. అంతేకాకుండా ఇరిగేషన్ అధికారులపై ధ్వజమెత్తారు. ముందుగా అక్కంపేట చెరువు పోట్టేల కాలువ కోందుపాలెం సమీపంలో బండేపల్లి కాలువ పనులపై ఇరిగేషన్ అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి, మస్తాన్ నాయుడు, పి రామకృష్ణయ్య, బొమ్మ రెడ్డి సురేంద్ర, శ్రీనివాసులు నాయుడు, రామ్మోహన్ రెడ్డి, అమీర్ భాష ,వేదుచర్ల వెంకటరమణ రెడ్డి, యానాది నాయుడు, రఘురామయ్య, రామకృష్ణయ్య ,సుమన్, బిజెపి మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మండల అన్ని శాఖ అధికారులు ,భారీగా టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన కోటారెడ్డి నగర్ నివాసులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఇటీవల స్మశానాలలో పిచ్చి చెట్లు తొలగింపు లో భాగంగాకోటారెడ్డి నగర్ లోని హిందూ స్మశాన వాటిక విపరీతంగా పిచ్చి చెట్లు మొలసి కార్యక్రమాలు చేసుకునే వీలుకాని విధంగా ఉన్నది ఈ స్మశాన వాటికలోఇక్కడ కమ్మ సామాజిక వర్గం నాయి బ్రాహ్మణ సామాజిక వర్గం పద్మశాలి బలిజ సామాజిక వర్గాలకు హిందూ స్మశాన వాటికగా ఉన్నది ఈ విషయాన్నిగమనించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్మశాన వాటిక లోని జంగిల్ క్లియరెన్స్ చేయించినందుకు కోటారెడ్డి నగర్ వాసులు అభినందనలు తెలియజేశారు.

భవన నిర్మాణాల పర్యవేక్షణకు చర్యలు - కమిషనర్ సూర్య తేజ

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని నూతన భవన నిర్మాణాలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా సచివాలయ వార్డు ప్లానింగ్ కార్యదర్శులు పర్యవేక్షించాలని కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు, సచివాలయ వార్డు ప్లానింగ్ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు.సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ నూతన భవన నిర్మాణ అనుమతుల కోసం యజమానులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అనంతరం సచివాలయ పరిధిలోని కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో స్థలాన్ని పరిశీలించి వివరాలను నమోదు చేయాలని సూచించారు. నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ కార్పొరేషన్ నిబంధనల మేరకు నిర్మాణం జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. ప్లాన్ మంజూరుకు అవసరమైన మేరకు ధ్రువీకరణ పత్రాలు సమర్పించకపోయినా, ఇతర ప్రమాణాలను పాటించకపోయినా భవన యజమానికి వివరణ అందించి పూర్తి వివరాలతో తిరిగి దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రణాళికాబద్ధమైన నగర నిర్మాణానికి కార్యదర్శులు అంతా కృషి చేయాలని కమిషనర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ దేవి కుమారి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ దశయ్య, టౌన్ ప్లానింగ్ సూపరింటెండెంట్ పద్మ, ప్లానింగ్ విభాగం గుమస్థాలు, సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

తరలి జమాయిల్ అక్రమమా.. సక్రమమా...

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక మండలంనుంచి గత కొన్ని రోజులుగా జామాయిల్ చెట్లు నరికించి పదుల సంఖ్యలో లారీలతో తరలిస్తున్నారు. ఇలా తరలించే జామాయిల్ పైస్థానికంగా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అనూహ్యంగా ఉదయగిరి ప్రాంతం నుంచి తరలిపోయేజామాయిల్ సక్రమమా! లేక అక్రమమా! అనే అంశంపై అటు అధికారులకు ఇటు ప్రజలకు స్పష్టత లేకుండా పోయింది. అక్రమార్కులు మాత్రం ప్రభుత్వ భూముల్లోని జామాయిల్ పంటను పట్టపగలే నరికించిసరిహద్దులు దాటిస్తున్నారు. గత కొన్ని రోజులుగా నరుకుతున్న జామాయిల్ పంట సక్రమమైంది అయితే కొన్ని రోజుల క్రితం లారీని పోలీసులు పట్టుకొని అదుపులోకి ఎందుకు తీసుకుంటారు అనే ప్రశ్న ఒకవైపు అక్రమమై అయితే అధికారులు ఏం చేస్తున్నారు అనే ప్రశ్న మరోవైపు వైపు మండల ప్రజానీకాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తుంది. అక్రమార్కులతో రెవిన్యూ అధికారులు చేతులు కలిపారా అని కూడా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈతంగమంతా మండల తాసిల్దార్ సెలవులో ఉన్నప్పుడు జరగటం, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినాలు ఉన్నప్పుడు జరగటం, తాసిల్దార్ బదిలీ అయిన తర్వాత జరగటం లాంటి సంఘటనలు చూస్తూ ఉంటే పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జామాయిల్ నరికించి తరలించే క్రమంలో సదరు పొలాల దగ్గర రైతులు లేకపోవడం అటవీ శాఖ రెవెన్యూ శాఖ అనుమతులు లేకుండా ఉండటం కూడా జామాయిల్ అక్రమ తరలింపు జరుగుతోంది అనే వాదనకు ఊతమిస్తోంది. ఉదయగిరి ప్రాంతంలో తరలిపోతున్న అక్రమ జామాయిల్ తరలింపు పై అధికారులు గట్టి నిఘా వుంచాల్సి వుంది.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : గురువారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు. ఉదయం 7 గంటలకు - కందుకూరు పట్టణంలోని 9 వ వార్డు ఆదిఆంధ్ర కాలనీలో.. ఉదయం 9.30 గంటలకు - లింగసముద్రం పంచాయతీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంతంలో....ఉదయం 11 గంట లకు - వలేటివారిపాలెం మండలం పోకూరు ఎస్సీ కాలనీలో... జరిగే పింఛన్ల పంపిణీలో పాల్గొంటారు. కావున తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు హాజరు కావలసినదిగా కోరారు.

బుజ్జి రెడ్డిని పరామర్శించిన కాటంరెడ్డి

విశాలాంధ్ర -అనంతసాగరం : ఉప్పలపాడు హైవే లోని పాఠశాల యాజమాన్యం సోమశిల గ్రామానికి చెందిన బుజ్జిరెడ్డి పై దాడి జరిగిన విషయం విధితమే. బుధవారం ఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి బుజ్జి రెడ్డి పరామర్శించారు. బుజ్జి రెడ్డి పాపా లాస్య నాన్న పై దాడి చేసిన సంఘటన కళ్లారా చూసి నేను స్కూలుకు వెళ్ళనంటుందని కుటుంబ సభ్యులు ఎంఈఓ కు తెలిపారు. మాకు న్యాయం చేయాలని ఎంఈఓను వారూ కోరారు. ఈ కార్యక్రమంలో సోమశిల టిడిపి నాయకులు జంజం నారాయణ, విద్యార్థి సంఘం నాయకుడు, తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ ఉపాధ్యాయ దంపతులను సన్మానం

విశాలాంధ్ర-జలదంకి : జలదంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు కొండారెడ్డి, హెచ్ఎం సతీమణి,పాఠశాల ఉపాధ్యాయిని అరుణ భారతి దేవి లు బుధవారం పదవి విరమణ చేశారు. 41 సంవత్సరాలుగా విద్యార్థులకు సేవలు అందించిన ఘనత కొండారెడ్డి భారతీదేవి దంపతులదని పలువురు ప్రజా ప్రతినిధులు మండల విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. విద్యాపరంగా పాఠశాల అభివృద్ధిలో వారు చేసిన సేవలు వెలకట్టలేని వన్నారు. 9 సంవత్సరాలుగా జలదంకి జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల కొండారెడ్డి హెచ్ఎంగా ఎంతో అభివృద్ధి చెందిందని, అలాగే ఎందరో విద్యార్థినీ విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ వచ్చేందుకు కొండారెడ్డి చేసిన కృషి చెప్పలేనిది అన్నారు. ప్రతి సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి మద్దుల లక్ష్మీనరసింహారావు(మోడరన్) ఐదు లక్షల రూపాయల ఫిక్స్ బాండును హెచ్ఎం కొండారెడ్డి చేతుల మీదగా పాఠశాల ప్రస్తుత హెచ్ఎం మాల్యాద్రి అందజేశారు. ఈ బాండ్ మీద వచ్చే వడ్డీ నగదును విద్యార్థులకు ప్రతి సంవత్సరం బహుమతి ప్రధానం చేయాల్సిందిగా నరసింహారావు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు జి వెంకట రమణయ్య, ఎంఈఓ లు, శ్రీధర్ నాగేశ్వరరావు, మండలంలోని ప్రజా ప్రతినిధులు, పలు మండలాల విద్యాశాఖ అధికారులు, హెచ్ఎంలు, పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో నెల్లూరు జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
నెల్లూరు రూరల్, కావలి, కావలి రూరల్, ఆత్మకూరు, ఎ.ఎస్.పేట, కలువాయి,
సైదాపురం, పొదలకూరు, టి.పి.గూడూరు, వెంకటాచలం, ఇందుకూరుపేట,
చేజర్ల, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, సంగం, అల్లూరు, దుత్తలూరు.
వింజమూరు, కొడవలూరు, దగదర్తి
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 8074872332